విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, నవంబరు 2025

శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు కపిల పథకం పేటెంట్లు మంజూరు

విశాలాంధ్ర- పాణ్యం: శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు కపిల 2 పథకం కింద 30 పేటెంట్లు దక్కినట్లు ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ, ఇన్నోవేషన్ సెల్, ఏఐసిటిఈ సంయుక్తంగా ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు విద్యార్థుల్లో మేధో సంపత్తి హక్కులు ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆవిష్కరణలను రక్షించడం, వాటిని ప్రోత్సహించడం పథకం కింద పేటెంట్ దాఖలు ప్రక్రియకు అవసరమైన ఆర్థిక సహాయం శిక్షణ సాంకేతిక మార్గదర్శకత్వం అందించడం ఈ పథకం ధ్యేయమన్నారు. ఈ పథకం కింద కళాశాలకు వివిధ విభాగాల నుంచి 30 పేటెంట్ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది అన్నారు. ఈ సాధనకు కృషిచేసిన డీన్ జి. సౌమ్య, కపిల కోఆర్డినేటర్ ఎం. షర్మిలాదేవిని కళాశాల అధ్యాపక బృందం, హెచ్ఓడిలు, ఐపిఆర్ బృందం సభ్యులు అభినందించారు.

మహిళలపై అన్యాయ, ఆకృత్యాలను అరికట్టాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: మహిళలపై జరిగే అన్యాయాలు ఆకృత్యాలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని మహిళా సమైక్య జిల్లా అధ్యక్షు కార్యదర్శి లక్ష్మీదేవి రజిత అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి రజిత నంద్యాల పట్టణ కార్యదర్శి సుశీలమ్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళ రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం బనగానపల్లె మండల నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా ఏలేశ్వరమ్మ మండల కార్యదర్శిగా స్వరూపతో పాటు ఎనిమిది మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకో వడం జరిగింది. సీపీఐ మండల కార్యదర్శి శివయ్య మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని ఎస్సీ బాలుర, ఎస్సీ బాలికల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జ్యోతి పూలే బాలికల వసతి గృహాన్ని స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ హరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్, తాహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంఈఓ శోభా వివేకవతిలు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల మౌలిక వసతులైన మరుగుదొడ్లు, స్నానగదులు, వసతి సౌకర్యాలు, ఆహారం, పాఠశాల వాతావరణం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ హరి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి రోజు హాస్టల్‌ను శుభ్రంగా ఉంచాలన్నారు. ఆహార నాణ్యత, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు, వార్డెన్‌తో అన్నారు. ఎంఈఓ శోభా వివేకవతి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తుందన్నారు. హాస్టల్ సదుపాయాలను మరింత మెరుగుపరచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, హాస్టల్ వార్డెన్‌లు ఖాదర్, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

ఇమామ్, మౌజమ్‌లకు రూ.90 కోట్లు విడుదల

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాల బకాయిల చెల్లింపుల కోసం రూ.90 కోట్లు విడుదల చేసిందని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముస్తాక్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియతో మాట్లాడుతూ ఇమామ్ వేతనం నెలకు రూ.10 వేలు, మౌజన్‌ల వేతనం నెలకు రూ.5 వేలని, గత సంవత్సరం ఏప్రిల్, మే, జూన్, ఈ సంవత్సరం జనవరి నుండి సెప్టెంబర్ వరకు మొత్తం రూ. 90 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాలు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాజా ఫరిద్, అబ్దుల్ రషీద్, అమిర్ బాషా, ఇస్మాయిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

చదవడం మాకిష్టం అనే నినాదంతో వారోత్సవాలు

విశాలాంధ్ర - వెలుగోడు: చదవడం మాకిష్టం వీ లవ్ రీడింగ్ అనే నినాదంతో వెలుగోడు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారిణి ఎన్ వి సుమలత పేర్కొన్నారు. గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి పునాది అని ఈ సందర్భంగా 14వ తేదీ బాలల దినోత్సవం నిర్వహించి వారోత్సవాలను ప్రారంభించుట, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, మారక ద్రవ్యాలపై అవగాహన సదస్సు, 16వ తేదీ గంధార ఉద్యమ పితామహులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు, రంగనాథన్ తదితరులకు ఘన నివాళి అర్పించుట, 17వ తేదీ స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకుంటూ ప్రముఖుల ప్రసంగాలు, 18వ తేదీ విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించుట, 19వ తేదీ మహిళా దినోత్సవం, 20వ తేదీ అక్షరాస్యత దినోత్సవం వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించబడును. .

శనగ సాగు రైతులను వెంటాడుతున్న కష్టాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : శనగ పంట సాగు చేసిన రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. సాగు చేసిన పంట భారీ వర్షాలతో కుళ్ళిపోయి కనుమరుగయింది. లోతట్టు పంట పొలాలపై వర్షపు నీరు ప్రవహించడంతోపాటు నిలువ ఉండి పొలాల తడి ఆరకపోవడంతో శనగ పంట దెబ్బతిన్నది. పంట సాగు చేసినప్పటి నుండి వరుసగా వర్షాలు కురవడంతో చాలా రోజుల వరకు సాగు చేసిన పంట పొలాలు జలమయంగా మారిపోయాయి.దీంతో పంట దెబ్బతిన పొలాలలో మరోసారి విత్తన సాగుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు. నెలరోజుల కిందట మండలంలోని మీర్జాపురం, బెలుం, బెలుం సింగవరం, కొలిమిగుండ్ల గ్రామాల పరిధిలో వర్షాధారంగా రైతన్నలు శనగ పంటను సాగు చేశారు. పంట సాగు చేసినప్పటి నుండి అడపా దడపా మోస్తారు వర్షాలు కురిసిన ఈనెల 5వ తేదీన భారీ వర్షానికి శనగ పంట భారీగా దెబ్బ తిన్నది. పొలాలలో తడి ఆరకపోవడంతో మూడు వారాల పంట కుళ్లిపోయింది. పై గ్రామాల పరిధిలో దాదాపు 800 ఎకరాలలో పంట సాగు చేయగా 250 ఎకరాలలో పంట దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. దెబ్బతిన్న ప్రాంతాలలో మరోసారి రైతన్నలు సెనగ విత్తనం వేయడానికి సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే విత్తనం ఎరువులు కూలీలు తదితర ఖర్చులకోసం ఎకరానికి రు 15వేలు ఖర్చు చేయగా, మరోసారి ఎకరాకి అదనం భారం పడుతుండడంతో రైతన్నల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కనీసం సబ్సిడీ సెనగ విత్తనాలు ఇచ్చి ఆదుకోవాలని కూడా కోరుతున్నారు. శనగ పంట సాగు చేసిన రైతున్నలను కష్టాలు వెంటాడుతున్నడంతో ఆవేదన చెందుతున్నారు.

కుందూ వంతెన పునరుద్ధరణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పాత కుందు నది వంతెన ప్రస్తుత స్థితిని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డిఓ విశ్వనాథ్, కమిషనర్ శేషన్నలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కుందూనది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికే నూతన వంతెన నిర్మాణానికి భూసేకరణ నిధులు విడుదల చేసిందన్నారు. కొత్త వంతెన పూర్తవడానికి కొంత సమయం పట్టే అవకాశముందని, అంతవరకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పాత వంతెనను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త వంతెన పనులు పూర్తయ్యేంత వరకు పాత వంతెన వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అధికారులు సూచించిన నియమాలను తప్పక పాటించాలని కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం కోసం ఆ స్థలాలను ఉపయోగించే అవకాశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

వెలుగులో అవినీతికి పాల్పడితే విధుల నుండి తొలగిస్తాం : పీడీ శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర - రుద్రవరం: వెలుగు సిబ్బంది అవినీతికి పాల్పడితే విధుల నుండి తొలగిస్తామని వెలుగు పీడీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం రుద్రవరంలోని వెలుగు కార్యాలయంలో చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల మండలా లకు చెందిన వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పొదుపు గ్రూపు సభ్యులకు ఫేస్ యాప్ విధానాన్ని అమలు పరుస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి సభ్యురాలు ఏ గ్రూపులో ఉన్నది తెలుస్తుందన్నారు. సమావేశాలు నిర్వహించి ఆ సభ్యురాలకు ఏ విధంగా లోను ఇచ్చేందుకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. వెలుగు సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. వెలుగు సిబ్బంది ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తే అటువంటి వారిపై కేసులో నమోదు చేసి విధులనుండి తొలగిస్తామన్నారు. వివో ఏలు పొదుపు గ్రూపు సభ్యుల నుండి బ్యాంకు నుండి రుణాలు ఇప్పించే సమయంలో వారి వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తే వెంటనే వారిని తొలగిస్తామన్నారు. పొదుపు మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు చేపల పెంపకం అరకు కాఫీ, స్నేక్ నెట్స్ వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వము సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి ఏజీఎం నాగప్రసాద్, డిపిఎం ఐబి నాయక్, డేటా ఆపరేటర్ గోపాల్, ఏపిఎం వసంతకుమారి, ఆయా మండలాల ఏపీఎం,సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ పరిసరాలు శుభ్రం చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : స్థానిక గ్రామపంచాయతీలో ఉన్న ఎస్సీ కమ్యూనిటి హాల్ ముళ్ళ పొదలతో నిండి ఉండడం వల్ల పాములు తిరుగుతూ ఉన్నాయి. దీంతో సర్పంచ్ మేకల ఓబులేసు స్పందించి, గురువారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ పరిసరాలను జెసిబి తో శుభ్రం చేయించారు. రోడ్స్ ఇరుపక్కన ముళ్ల కంపలను తొలగించడము జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన నిషేధమని, రోడ్స్ వెంట మల విసర్జన చేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదు అన్నారు.

అట్టహాసంగా మండల, గ్రామ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: తాలూకాలోని కార్యకర్తలకు భూమా కుటుంబం, టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ఆళ్లగడ్డ నియోజకవర్గ మండల మరియు గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి, భూమా శోభా నాగిరెడ్డి దంపతుల చిత్రపటానికి పూలమాలవేసి వారు నివాళులు అర్పించారు. అనంతరం ఢిల్లీలో జరిగిన బాంబు బ్లాస్ట్‌లో మృతుల వారి ఆత్మ శాంతి చేకూరాలని ఒక్క నిమిషం పాటు మౌనం పాటించారు. ఆళ్లగడ్డ మండల టిడిపి అధ్యక్షులుగా శీలం హరికుమార్ రెడ్డి, రుద్రవరం అధ్యక్షులుగా రంగయ్య, చాగలమర్రి అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉయ్యాలవాడ అధ్యక్షులుగా బోరెడ్డి శేఖర్ రెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ ప్రధాన కార్యదర్శిగా అనంత రామ సుబ్బారెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆళ్లగడ్డలో తాను ఇచ్చిన మాట ప్రకారం ఐదు వేల ఉద్యోగాలు ఇప్పిస్తానన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు, జాబ్ లు వచ్చే లాగా చూసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యకర్తలపై పెట్టిన కేసులు అన్ని తీసివేసేలాగా చూసుకుంటామని కార్యకర్తలకు అండగా భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మాజీ సర్పంచ్ అన్సర్ భాష,కౌన్సిలర్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - చాగలమర్రి : సమిష్టి కృషితో కుష్టు వ్యాధిని నిర్మూలిద్దామని వైద్యులు అంజలి పిలుపునిచ్చారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేపై గురువారం ఆరోగ్య, ఈశా కార్యకర్తలు, మగ వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి మాట్లాడుతూ 30 వరకు కుష్టు కొత్త కేసుల గుర్తింపుకై ఇంటింటి సర్వే చేపట్టడం జరుగు తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరధిలో 24 బృందాలతో సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. లెప్రసీ నోడల్ అధికారి రామలింగారెడ్డి, డిప్యూటి హెచ్ఈఓ విజయ భారతి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాక్య నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రజిత, ఆత్మకూరు సీపీఐ మండల కార్యదర్శి టి.ప్రతాప్ పాల్గొనడం జరిగింది. ఈ నూతన కమిటీలు 16 సభ్యుల తో కమిటీ ఎన్నుకోగా అందులో అధ్యక్షురాలుగా లక్ష్మీరత్తమ్మ, ఆత్మకూరూ మండల ఎన్ఎఫ్ డబ్ల్యు కార్యదర్శిగా మూర్తుజాబీ, కోశాధికారిగా మౌలాబీ, ఉపాధ్య క్షులుగా జమ్ములమ్మ శిరీష బాయి, సహాయ కార్యదర్శిలుగా జి.లక్ష్మీ దేవి, నాగ శేషమ్మ కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

పారదర్శకంగా భూ రీసర్వే

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలో చేపట్టిన భూ రీసర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు ఆల్ఫ్రెడ్ తెలిపారు. గురువారం మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీసర్వేను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో భూ రీ సర్వే వేగవంతంగా జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు వారి భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా కొలతలు వేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దన్నారు. ఆయన వెంట రీసర్వే డూప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ ఉశేనయ్య, మండలం సర్వేయర్ నాగార్జున నాయక్, వీఆర్వోలు యువకాంత్, అంకాలయ్య, సర్వేయర్లు మహమ్మద్ రఫీ, అహమ్మద్ అలీ ఉన్నారు.

ఆర్జీఎం అధ్యాపకునికి డాక్టరేట్

విశాలాంధ్ర - పాణ్యం: మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సిఎస్ఇ విభాగం అధ్యాపకుడు ఓరుగంటి సంపత్ డాక్టరేట్ పట్టా పొందినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్, వైస్ ఛాన్సలర్ బసవరావుచే డాక్టరేట్ పట్టా అందుకున్నారన్నారు. ఎనర్జీ ఎఫిషియన్ రూటింగ్ స్ట్రాటజీ ఫర్ లార్జ్ స్కేల్ వైర్లెస్ సెన్సార్ ఇన్ హీటరో జీనియస్ నెట్వర్క్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతి రాముడు, ఎండి శివరాం, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, హెచ్ఓడీ డాక్టర్ సుబ్బారెడ్డిలు సంపత్‌ను అభినందించారు.

టీడీపీ నేత సుంకిరెడ్డి మృతి.. సంతాపం తెలిపిన మంత్రి



విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండలంలోని భీమునిపాడుకు చెందిన టిడిపి నాయకులు చిన్న సుంకిరెడ్డి కడప సెంట్రల్ జైల్లో గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. సుంకిరెడ్డి, భీమునిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నేత నరసింహారెడ్డి హత్య కేసులో కడప సెంట్రల్ జైల్‌లో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తునారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ముఖ్య అనుచరుడైన సుంకిరెడ్డి గురువారం జైల్లో మార్నింగ్ వాక్ చేసి బాత్రూంకు వెళ్లగా బాత్రూంలోనే పడిపోయాడు. ఇది గమనించిన జైలు సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జైలు సిబ్బంది ఈ విషయాన్ని భీమునిపాడులోని సుంకిరెడ్డి బంధువులకు తెలిపారు. ఈ హత్య కేసులో సుంకిరెడ్డితో పాటు ఆయన కుమారుడు సురేంద్ర నాథ్ రెడ్డి, మరో ముగ్గురు యావ జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

సుంకిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు - మంత్రి బీసీ : కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత అరికట్ల సుంకిరెడ్డి మరణంపై రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కోవెలకుంట్ల మండలంలో టీడీపీ గతంలో క్రియాశీలక నేతగా సేవలందించిన సుంకిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం దురదృష్టకరమన్నారు.

కౌలు రైతు బంధు గొల్ల రాజేష్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రభుత్వం కూడా చేయలేని సేవలను మంచి మనసుతో గొల్ల రాజేష్ చేశారు. కష్టకాలంలో కౌలు రైతుల పక్కన నిలబడ్డ ఆయన దాతృత్వం అమోఘమని రాయలసీమ సాగునీటి సాధన సమితి వ్యవస్థాపకుడు బొజ్జా దశరథ రామిరెడ్డి ప్రశంసించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టం వాటిల్లిన రైతులను ఆదుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త గొల్ల రాజేష్ తన సొంత నిధులతో వంద మంది కౌలు రైతులకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. గురువారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో బొజ్జా దశరథ రామిరెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుముల రహీం, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.మార్క్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, ఎపియుడబ్లుజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ బాష, సీనియర్ రిపోర్టర్ నూర్ బాష తదితరులు పాల్గొన్నారు. గొల్ల రాజేష్ స్వయంగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా, పాత్రికేయుడు నూర్ బాష రైతులకు సాయాన్ని అందజేశారు. రైతుల సంక్షేమమే సమాజ సమతుల్యతకు పునాదన్నారు.

నియోజవర్గ టీడీపీ క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - బనగానపల్లె: నియోజవర్గ స్థాయి మండల క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారు బాధ్యతగా పనిచేయాలని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు నియోజవర్గ క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, నియోజవర్గ పరిశీలకుడు నటేష్ చౌదరి పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు తమ పరిధిలో గల ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం ద్వారా పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలపడుతుందన్నారు.

పశువులపై పిచ్చి కుక్క దాడి

విశాలాంధ్ర -కొత్తపల్లి: సింగరాజు పల్లి గ్రామంలో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. రాత్రి, పగలు తేడా లేకుండా పశువులపై పిచ్చికుక్క దాడి చేస్తుంది. గురువారం కూడా గ్రామంలో సుమారు 5 పశువులపై పచ్చికుక్క దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గత నాలుగు రోజుల నుంచి ఓ పిచ్చి కుక్క గ్రామంలో చొరబడి ఆవులు, గేదెలు, బర్రె దూడలు, ఎద్దులపై దాడి చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 20 పశువులపై దాడి చేసి రక్తగాయాలు చేసిందని తెలిపారు. నాలుగు రోజుల క్రిందట ఓ పిచ్చికుక్కను చంపినా ఇంకోటి వచ్చిందని దీంతో రాత్రి నిద్ర మానుకొని పశువులకు కాపాల కాస్తున్నామని చెప్పారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల క్రిందట కూడా ఓ ఎద్దు ఇలా కుక్క కరవడంతో పిచ్చి పట్టి చనిపోయిందని తెలిపారు. రెండురోజుల క్రిందట 4, బుధవారం రాత్రి 7, గురువారం ఉదయం 5 పశువులపై పిచ్చికుక్క దాడిచేసి రక్తగాయాలు చేసిందని ప్రజలు తెలుపుతున్నారు. ఈ పిచ్చి కుక్క ఇంకా ఇతర పశువులు, మనుషులపై దాడిచేసి గాయపరచకముందె అధికారులు చర్యలు తీసుకొని పిచ్చికుక్క బెడదను లేకుండా చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై పశువైద్యాధికారి అశోక్ కుమార్‌ను వివరణ కోరగా ప్రస్తుతం మా దగ్గర ఉన్న 100 డోసుల వ్యాక్సిన్ గ్రామానికి పంపించామని ఇవి ఒక్కో పశువుకు మూడు డోసులకు వస్తుందని మిగిలిన రెండు డోసులు వేసేందుకు కర్నూలు నుంచి వ్యాక్సిన్ తెప్పించి

అధిక బరువుతో లారీలు

చిద్రమవుతున్న రహదారులు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా వందల సంఖ్యలో మట్టి టిప్పర్లు అధిక లోడుతో ప్రతినిత్యం వెళుతున్నాయి. దీంతో ఆర్ అండ్ బీ రహదారులు చిద్రమై గుంతల మయంగా మారుతున్నాయి. బనగానపల్లె నుండి కోవెలకుంట్లకు నిత్యం వందల సంఖ్యలో టిప్పర్లు తిరుగుతుండడంతో ఇతర ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు. నంద్యాల నుండి కడప జిల్లా జమ్మలమడుగు వరకు నేషనల్ హైవే 167కె నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిర్మాణ బాధ్యతలు చేపట్టిన ఎస్ఆంసీ యాజమాన్యం కోవెలకుంట్ల ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద క్యాంపు ఏర్పాటు చేసుకొని నిర్మాణ పనులు జరుపుతోంది.బనగానపల్లె పట్టణ సమీపంలోని రవ్వల కొండ నుండి పెద్ద ఎత్తున మట్టిని టిప్పర్లలో వేసి కోవెలకుంట్ల మీదుగా తరలిస్తున్నారు. నిబంధనకు విరుద్ధంగా అధికంగా మట్టిని నింపుకొని అధిక లోడుతో టిప్పర్లతో తీసుకొని వస్తున్నారు. కనీసం టిప్పర్లపై టార్పలెంట్ పట్టలు కప్పుకొని రావాల్సి ఉండగా నిబంధనలు విరుద్ధంగా అలానే ఓపెన్‌గా టిప్పర్లలో మట్టి వేసుకొని వస్తున్నారు. దీంతో టిప్పర్లలోని మట్టి కుదుపులకు రోడ్లపై పడిపోతుంది అంతేగాక గాలికి దుమ్ము రేగి ఇతర ప్రయాణం పడుతుంది. దీంతో రోడ్లపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ల వెనుక పెద్దపెద్ద ఎత్తున దుమ్ము రేగుతున్నడంతో వాటి వెనకాల వెళ్లే ప్రయాణికులు నరకంచూస్తున్నారు. కోవెలకుంట్ల పట్టణ శివారులో కుందూ నది వద్ద వైన్డింగ్‌లో వచ్చిన గ్రావెల్ సైతం ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఎన్ హెచ్ 167కే కాంట్రాక్టర్ తరలించుకుని వెళ్తున్నాడనీ ఆరోపణలో ఉన్నాయి. కోవెలకుంట్ల పట్టణం ప్రధాన రహదారి గుండా టిప్పర్లు వెళుతుండడంతో వాటి వల్ల వచ్చే దుమ్ము దూలికి దుకాణదారులు రోడ్లపై ఉండే చిరు వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రోగాల బారినపడి ఆసుపత్రి పాల వుతు న్నారు. నిర్మాణం కంపెనీ ఎస్ఆర్‌సీ యాజమాన్యానికి ఇవేమీ పట్టడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నిర్మాణ సంస్థ అనంతపురం జిల్లాకు చెందిన ఒక పార్టీ చెందినది కావడంతో స్థానిక అధికారులు నోరు మెదపడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

శేఖర్ ఏఈ నేషనల్ హైవే అధికారి వివరణ : నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు ఎన్ హెచ్ 167కె రహదారి నిర్మాణం జరుగుతోంది. మట్టి తరలించే టిప్పర్లపై మట్టి కింద పడకుండా టార్పలిన్ పట్టలు కప్పేలా చర్యలు తీసుకుంటాం. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడతాం. టిప్పర్లు అధిక లోడుతో వస్తున్న వ్యవహారం తమ పరిధిలో లేదు. అది ట్రాన్స్ ఫోర్ట్ అధికారుల పరిధిలోనిది.

నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లు తరలింపు : సీపీఎం జిల్లా నాయకులు సుధాకర్ నంద్యాల - జమ్మలమడుగు నేషనల్ హైవే 167కే నిర్మాణంలో ఎస్ఆర్‌సి యాజమాన్యం నిబంధనలు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారు. అధిక లోడుతో ప్రతి రోజు వందలాది టిప్పర్లు మట్టితో వస్తున్నాయి. దీంతో రోడ్లు దెబ్బ తిని గుంతలుపడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మట్టి టిప్పర్లపై టార్పలిన్ పట్టలు లేకుండా వస్తుండడంతో దుమ్ము, దూలికివాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 14, నవంబరు 2025

పార్టీని బలోపేతం చేయండి

కార్యకర్తలే టీడీపీకి బలమైన స్థంభాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కోడుమూరు : ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అన్న నినాదంతో ఏర్పాటైన టీడీపీ కార్యకర్తలే పునాది స్తంభాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. పట్టణంలోని స్థానిక స్నేహ వినాయక కళ్యాణమండవంలో గురువారం కోడుమూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి టిడిపి మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీల ఇన్చార్జిల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికార. కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన టీడీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వేదికపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమైన పిల్లర్స్, సేవాభావంతో ప్రజల మేలు కోసం కృషి చేస్తేనే పార్టీ మరింత బలపడుతుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేడిసిసి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించి పని చేయాలని కోరారు. పార్టీపై విశ్వాసం,నిబద్ధతతో పని చేయడం ప్రతి నిజమైన కార్యకర్త ధర్మమని పిలుపు నిచ్చారు. 2019లో అధికారంలోకొచ్చిన వైఎస్ జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగతిపాలు చేసి, సర్వనాశనం చేశా డని విమర్శించారు. కార్యక్రమంలో గాజులదిన్నె ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కెఈ మల్లికార్జున గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిపి ఎల్లప్ప నాయుడు, టిడిపి నాయకులు ఎండి నిహార్,జె ఇంతియాజ్, కరెంటు శ్రీను,కెఈ రఘుబాబుగౌడ్, మోడల్ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.మధు, చిన్న బండ బాష, చంద్రశేఖర్, ఉగాది సీతారాముడు, ఉగాది వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి ముడుమలగుర్తి విష్ణువర్ధన్ రెడ్డి, ముడుమలగుర్తి మధు ,గోరంట్ల సర్పంచ్ సద్దల బాలకృష్ణ, కున్నూరు మధు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని, రాబోయో స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మొదటి సారిగా గురువారం జిల్లాకు వచ్చిన ఈశ్వరయ్యకు సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. వినాయకఘాట్ నుండి సీఆర్ భవన్ వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ భవన్‌లో ఆయనకు సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు పుల మాలలు, శాలువలతో సన్మానించారు. ఈసందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ శాలువలు, పూలమాలల వలన ఎటువంటి ఉపయోగం లేదని, ఈడబ్బును పార్టీకి విరాళంగా ఇవ్వడం వలన పార్టీ నిధికి ఉపయోగపడతాయన్నారు. ఎందరో మహాను భావులు గొప్పత్యాగాలు చేసి, జీవితాలు పనంగా పెట్టి సర్వస్వం త్యాగాలు చేసి ఈ పార్టీని కాపాడారు, నేడు పార్టీ రాష్ట్రకార్యదర్శి బాధ్యతలు నాకు అప్పగించారు. ఇది పదవి కాదు బాధ్యత, బాధ్యతను సక్రమంగా నెరవేర్చితే అదిసాకారం అవుతుందన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ మరింత విస్తరించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కర్నూలు నగరంతోపాటు జిల్లాలో ఎర్రజెండా ఎగరాలన్నారు. మీ అభిమానంకు ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. అంతకు ముందు సీపీఐ జిల్లా సమితి, నగర సమితి, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏపీ మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు, అభిమానులు, పార్టీశ్రేయోభిలాషులు ఈశ్వరయ్య,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులును బొకేలు, పూలమాలలతో, శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప, లెనిన్‌బాబు, సీనియర్ నాయకులు జగన్నాథం, మనోహర్ మాణిక్యం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభిరసూల్, కారుమంచి, రాజాసాహెబ్, మద్దిలేటి శెట్టి, రంగన్న, విరూపాక్షి,సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షకార్యదర్శుల గిడ్డమ్మ, శ్రావణి, భారతి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జె.లలితమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శు శ్రీరాములు, శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సోమన్న, శబీర్‌బాష, శరత్, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏపీ రైతుసంఘం నాయకులు డి.శ్రీనివాసరావు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాముడు, నాగరాజు వివిధ ప్రజాసంఘాల, నాయకులు కార్యకర్తలు, మహిళా సమాఖ్య నాయకులు, దప్పుకళాకారులు పాల్గొన్నారు.

గుజ్జుల ఈశ్వరయ్య, కె.రామాంజనేయులులను మర్యాదపూర్వకంగా కలిసిన ఐఏఎల్ నాయకులు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూలు నగరంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజ నేయులు గురువారం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్, జిల్లా కోశాధికారి పి.దస్తగిరి, జి.శ్రీనివాసులు, బద్దల్ లక్ష్మీనారాయణ, షేక్ షఫీ, అబ్దుల్ రహీమ్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన బాధితులు పనిచేసి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొట్టమొదటిసారి కర్నూల్ జిల్లాకు రావడం ఎంతో సంతోషకర విషయం అన్నారు. ఇంకా వీరిద్దరూ మంచి పదవులు పొందాలని ఇలాంటి నాయకులు సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా కావడం చాలా సంతోషకర విషయం అన్నారు. పార్టీ ఆయనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాడని మేము ఆశిస్తున్నాం. వీరిద్దరూ మంచి పదవిలో ఉన్నంత స్థాయికి ఇంకా ఎదగాలన్నారు.

స్మశాన స్థలం లేక ఇక్కట్లు తప్పడం లేదు

విశాలాంధ్ర - హొళగుంద: హెరున్నూరు కొట్టాలలో హిందూ స్మశానం స్థలం లేక ఇక్కట్లు తప్పడం లేదని ప్రజల గురువారం వాపోయారు. ఎవరైనా అనారోగ్యంతో, వివిధ కారణాలతో, మృతి చెందిన వారిని స్మశానంలో కూర్చాలంటే నానా అవస్థలు పడుతున్నామని అన్నారు. హిందూ స్మశాన స్థలం లేక కొండలు శవాలను పూజితే కర్ణాటక అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారని అన్నారు. కొందరు శవాలను దహనం చేయడానికి దూరప్రాంతా లకు శవాలను కాల్చుతున్నారన్నారు. ఎన్నో ఏళ్ల నుండి స్మశానం స్థలం లేక నానా అవస్థలు పడుతున్న సంబంధిత అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. హిందూ స్మశాన స్థలం ఏర్పాటు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదించిన పట్టించుకోలేదని అన్నారు. స్మశానం స్థలం లేక కొండల్లో, సొంత పొలాల్లో, శవాలను పూడ్చుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని హిందూ స్మశాన స్థలం ఏర్పాటుచేసి పుణ్యం కట్టుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

తైక్వాండో క్రీడాకారులకు అభినందన కార్యక్రమము

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: హైదరాబాద్ స్కూల్ నందు ఈనెల 9వ తేదీన జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అభినందనలు తెలిపారు. హైదరాబాద్ స్కూల్ తరఫునుండి గోల్డ్-2, సిల్వర్-2, బ్రాంచ్-6 సాధించారని తెలిపారు. అందులో కేశవ్ గోల్డ్, నేహా గోల్డ్, తోసిఫ్ సిల్వర్, అజీజ సిల్వర్ మెడల్స్ సాధించి స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌కు ఎన్నిక అయినట్లు తెలిపారు. పథకాలను సాధించిన క్రీడాకా రులను కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ ప్రత్యేకంగా అభినందిస్తూ ఈనెల 15, 16 తేదీల్లో కాకినాడలో జరగబోయే స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో చక్కగా ఆడి తమ స్కూల్‌కి తల్లిదండ్రులకు కోచ్ బి.వెంకటేశ్వర్లుకి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సి పాల్ రాఘవ లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో ప్రతి సంవత్సరం డిసెంబర్ మొదటి ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగుతుందని, అలాగే ఈ సంవత్సరం కూడ డిసెంబర్ మొదటి ఆదివారం అనగా 07.12.2025 ఉదయం:- 10 గంటల నుండి మధ్యాహ్నం 01:30 వరకు నిర్వహించడం జరుగుతుందని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఇ.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ఫూర్తి దాయకమైన అనుభవాలను విద్యార్థులతో పాలుపంచుకొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విద్యాలయ సిబ్బంది మన స్ఫూర్తిగా కోరడమైనదన్నారు.

ఎల్లెల్సీ దిగువ కాలువలో మహిళ శవం

విశాలాంధ్ర - హొళగుంద: తుంగభద్ర ఎల్ఎల్సి దిగువ కాలువలో గురువారం గుర్తు తెలియని మహిళా శవం కొట్టుకొచ్చిందని హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి రామ్ శంకర్ నాయక్ తెలిపారు. మృతురాలు అనారోగ్యంతో ఉన్నట్లు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కించిన ప్లాస్టిక్ వస్తువు ఉందన్నారు. దాదాపు 55 సంవత్సరాల వయసురాలని కర్ణాటక చెందిన మహిళ అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

రబీసీజన్ పంటలకు సాగునీరు అందిస్తాం

విశాలాంధ్ర -గోనెగండ్ల: రబీ సీజన్ పంటలకు సాగునీరు అందిస్తామని జీడీపీ డ్యాం చైర్మన్ కెయి మల్లికార్జున గౌడ్ అన్నారు. గురువారం స్థానిక జీడీపీ ఆఫీస్ నందు సాగునీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జీడీపీ డ్యాం చైర్మన్ కెయి మల్లికార్జున గౌడ్, జీడీపీ డీఈ సుబ్బారాయుడు, జీడీపీ ఏఈ మహమ్మద్ అలీ హాజరు అయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షత డ్యాం చైర్మన్ కెయి మల్లికార్జున గౌడ్ వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్‌లో వేసిన పంటలకు సాగునీరు అందిస్తాం.అలాగే చివరి ఆయకట్టు భూములకు నీళ్ల అందిస్తామని అన్నారు. పంట కాలువలకు మరమ్మతులు చేయించిచాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సాగునీటి సంఘాల అధ్యక్షులకు తెలిపారు.ఈ సమావేశంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు నరసప్పగౌడు, బడేసానాయుడు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉగ్ర నరసింహ, జీడీపీ సిబ్బంది పాల్గొంది.

ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న సూక్ష్మ సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఇటీవలే కాలంలో పునరుద్ధరించిన హెల్ప్ డెస్క్ విభాగం అద్భుత ఫలితాలు ఇస్తోందని చెప్పారు. పండుగలు, సెలవు దినాలతో సహా ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సేవలందిస్తున్న ఈ విభాగం, మేనేజర్ ఎన్.చిన్న రాముడు పర్యవేక్షణలో ముగ్గురు సిబ్బందితో సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారి మరమ్మత్తులు, ముళ్ల తొలగింపు, తాగునీటి సరఫరా, జంతు బెడద వంటి అనేక చిన్నచిన్న సమస్యలను స్వీకరించి సత్వరమే పరిష్కరి స్తున్నామని కమిషనర్ వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నా మని, చిన్న సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశా మన్నారు. గడచిన నెల కాలంలో 148 ఫిర్యాదులు స్వీకరించగా, అందులో 94 సమస్యలు పరిష్కరించా మన్నారు. మిగిలిన ఫిర్యాదులను కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు ఏవైనా ఫిర్యాదులు, ఇబ్బందులు ఎదుర్కొంటే 08518-221847 నంబరుకు కాల్ చేయవచ్చని లేదా వాట్సాప్ 7422992299 ద్వారా ఫిర్యాదు ఇవ్వ వచ్చని కమిషనర్ సూచించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

కోయిలకొండ శివారుల్లో చిరుత సంచారం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని కోయిల కొండ గ్రామ సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ గ్రామ పొలిమేరలో ఉన్న కొండలలో చిరుత సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందన్నారు. పొలిమేర ప్రాంతాలైన దాసరగుండ్లు, మాదిగోనిమిట్ట కాకోండద, ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఉన్న ఏడుధనలకొండ, నలరాళ్లదడ, డోన్ నుంచి వచ్చే మెయిన్ రోడ్డు గరకన్న మిట్ట తదితర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు వాహన దారులు, పొలాల రైతులు తెలిపారు. చిరుత సంచారంతో కోయిలకొండ గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పశువుల కాపర్లు, పొలాలకు వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లాలంటే భయపడుతున్నారు అన్నారు. పొలం పనికి వెళ్లి సాయంకాలం ఆలస్యంగా చీకటిలో రావాలంటే ప్రజలు బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బ్రతుకుతున్నారు. రాత్రి సమయంలో కుక్కలను వేటాడి చంపి ఆహారం సమకూర్చుకొని జీవిస్తూ నీటిపారుదల ఉన్న ప్రాం తాల్లో అధికంగా సంచారం చేస్తుందన్నారు. కంది పంట పొలాలు వేపుగా పెరిగి, మనుషులు కనపడ నంత గుంపుగా ఉండడంతో ఎక్కువ శాతం చరిత కంది పంటలో స్థావరం వేస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. చిరుత సంచారం చేసే ప్రాంతాలకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వెళ్లాలని తెలుపుతున్నారు. చరవాణి ద్వారా చిరుత సంచారం విషయం ఫారెస్ట్ అధికారులకు తెలువగా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తామని అవసరమైతే చిరుతను ఆ ప్రాంతంలో సంచరించకుండా ఫారెస్ట్‌కు వచ్చే విధంగా చేస్తామని ఫారెస్ట్ అధికారి తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణలో మహిళకు గాయాలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఒకే సామాజిక వర్గంలో ఇంటి స్థలం కొరకు ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని మహిళకు రక్త గాయాలైన సంఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాలు మేరకు మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గీయులు స్థలం విషయంలో గొడవపడి ఒక మహిళకు చేయి మనకట్టు దగ్గర రక్త గాయాలయ్యాయి అన్నారు. గతంలో ఇరువర్గాల మధ్య కక్ష సాధింపు సాధిం పులు నెలకొని ఒక వర్గం ఊరు విడిచి వెళ్లారన్నారు. ఊరు విడిచి వెళ్లిన వారి ఇంటి పక్కల ఉన్న ఖాళీ స్థలమును గ్రామంలో కొంతమంది వ్యక్తులు వేరే వాళ్ళకు ఇచ్చే శారన్నారు. తమ స్థలం వేరే వాళ్ళు స్వాధీనం చేసుకున్నారని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గురువారం ఆర్ఐ, వీఆర్వో ఇద్దరు పోలీసులు విచారణ నిమిత్తమై గ్రామానికి చేరుకున్నారు. ఇరు వర్గాలకు మాట మాట పెరిగి గొడవకు దారి తీశావన్నారు. ఘర్షణలో మహిళ సుజాతమ్మకు రక్త గాయాలు అయ్యాయి. గాయపడిన మహిళను డోన్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

రూ.5 లక్షలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: శ్రీ కృష్ణ కాలచక్రం, 87వ విశ్వ శాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాల నుండి నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వశాంతి యజ్ఞానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే డా.వాల్మీకి పార్థసారథి అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ల చంద్రశేఖర్, మచాని వెంకటేష్ నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి యజ్ఞంలో పాల్గొని విశ్వశాంతి కోసం ప్రార్థనలు చేశారు.

లక్ష దీపోత్సవం చేద్దాం

విశాలాంధ్ర - వెల్దుర్తి: టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ మాటాడుతూ లక్ష దీపోత్సవ వేడుకలు కార్తీక మాస చివరి సోమవారం 17వ తారీకున వెల్దుర్తి బాయ్స్ పాఠశాలలో వేడుకలను ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం కర్నూల్ పూజ శ్రీ రూపేశ్వర చైతన్యదాస్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.ఈ.కృష్ణమూర్తి, కెఈ పభాకర్, టీడీపీ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, శివ సాయి బాబాలు హాజరవుతారని, భక్తులు, మహిళలు, వెల్దుర్తి గ్రామ మండల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరుకావాలని లక్ష దినోత్సవం విజయవంతం చేయాలని ఎల్ఈ జ్ఞానే శ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రుడు, ఐజయ, వడ్డే మల్లికార్జున, కిట్టు, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు వడ్డే మహేష్ బాబు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఇల్లు నిర్మించుకునే వారు డిమాండ్ ఎంట్రీ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి అన్నారు. గురువారం మండల పరిధిలోని కంబాలపాడు, చుంచుఎర్రగుడి గ్రామాల్లో పర్యటించి గతంలో ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను కలిసి ఇల్లు నిర్మించుకోవాలని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ మండలంలో 205 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాల కొరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అర్హులైన వారు ఈనెల 31 లోపు గ్రామ సచివాలయంలో డిమాండ్ ఎంట్రీలో నమోదు చేసుకొని ఇల్లు నిర్మించుకోవాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.1.60 లక్షలు చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ఆదినారాయణ, ఎంపీడీవో మోహన్ కుమార్, హౌసింగ్ ఏఈ శివ రాముడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వసుంధర లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

మండల కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు టీడీపీ మండల కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా జరిగింది. మండల అధ్యక్షులుగా గవిగట్టు మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా నల్లమల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మొట్రు రామాంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎంజీ నరసన్న, ఈరన్న, మునెప్ప, ముక్కన్న, సర్దార్ భాషా, శాంతయ్య, కొత్తూరు తిక్కయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కానుకగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నుంచి అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

విశాలాంధ్ర-పత్తికొంద: పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పరీక్షల విభాగపు ఉప కమీషనర్ గోవింద నాయక్ సూచించారు. గురువారం పత్తికొండలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలలలో పరీక్షల నిర్వహణ సదుపాయాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా మార్గదర్శనం ఇవ్వాలని, పదో తరగతి పరీక్షలపై దృష్టి సారించి 90 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 గాజుల రమేష్, పరీక్షల విభాగపు సీనియర్ అసిస్టెంట్ పిఎంసి ఖాన్, సిఆర్పి తులసిధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరు సొసైటీలకు చైర్మన్‌ల పేర్లు ఖరారు

విశాలాంధ్ర -ఆలూరు: నియోజకవర్గ పరిధిలోని ఆరు సహకార సొసైటీలకు చైర్మన్‌ల పేర్లు ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికలు టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో పూర్తయ్యాయి. ప్రతి మండలంలోని పార్టీ నేతలతో చర్చలు జరిపిన అనంతరం పార్టీ సీనియారిటీ, కార్యకర్తల నిబద్ధత, ప్రజా సేవా దృక్పథం ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక ఎంపికైన కొత్త చైర్మన్‌లు పార్టీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి తగిన విధంగా సేవలందిస్తామని, సొసైటీ పరిధిలో రైతుల అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చైర్మన్‌లు చింతకుంట మోక ప్రకాష్, రామదుర్గం ఎం.లక్ష్మి కాంత్, బెల్దెన్ కొండా రామంజీ, ఆలూరు బి.ఈరన్న, అస్పరి ఎం.రత్నమ్మ, హొళగుంద విష్ణువర్ధన్ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ సహకార సొసైటీలు గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రజలకు దగ్గరగా ఉండే నాయకులు, సేవా మనసున్న వారే ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న బంకులు తొలగించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల కేంద్రంలోని ఎమ్మిగనూరు కర్నూలు రోడ్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పలుకుదొడ్డి రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం జరుగుతున్న క్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని బంకులను తొలగించాలని టీడీపీ నాయకులు ఎంపీటీసీ ఈరన్న గౌడ్, ధనుంజయ, ఎమ్మార్పీఎస్ నాగరాజు, చికెన్ ఈరన్న తదితరులు ఎంపీడీవో రాణెమ్మను కలిసి వినతి పత్రం అందజేశారు. దాదాపు చాలా ఏళ్ల నుండి ప్రజల కష్టాలను చూసిన కేడిసిసిబి చైర్మన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రజల కష్టాలను గుర్తించారని వారి సహకారంతోనే రోడ్డు మంజూరు కావడం జరిగిందన్నారు. రోడ్డు అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల వారి ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండు సంవత్సరాల 2026 - 2027 కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్ లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 రెండు సంవత్సరాలకు జారీ చేసే అక్రిడిటేషన్స్‌కు నిబంధనల మేరకు అర్హత కలిగిన పాత్రికేయుల దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తారన్నారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ ఏడాది నవంబర్ 30 నాటికి ముగుస్తున్నందున నూతన అక్రిడిటేషన్స్ జారీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలు పోర్టల్‌లో పొందుపరచవలసి ఉన్నందున సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్‌లో పొందుపరిచి, జిరాక్స్ కాపీలను కర్నూలు కలెక్టరేట్‌లోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం పాత్రికేయులు నవంబర్ 14వ తేదీ నుండి ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో సూచించిన విధంగా సంబంధిత పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని సంచాలకులు తెలియచేసినట్లు ఆమె తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కర్నూలు పట్టణంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కర్నూలు ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో, నెలల తరబడి బైక్‌లు, కార్లు పార్కింగ్ చేసిన ప్రదేశాలలో, పార్సిల్ రవాణా కార్యాలయంలో తనిఖీలు చేపట్టామని కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ తెలిపారు. గురువారం కర్నూలు డిఎస్పీ, పట్టణ సిఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, నాల్గవ పట్టణ ఎస్సై శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగీలాలతో కలిసి కర్నూలు ఆర్‌టిసి బస్టాండ్ లోని అనుమానితుల ప్రయాణికుల బ్యాగులు, బస్టాండ్ పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అనుమానితుల కదలికలు, పార్సిల్ కార్యాలయంలో లగేజీలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112కు, డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ సూచించారు.

ప్రజలకు సక్రమంగా మంచినీరు అందిస్తాం

విశాలాంధ్ర - హొళగుంద: ప్రజలకు మంచినీరు సక్రమంగా అందిస్తామని సర్పంచ్ డీఎస్ హేసానుల్ల అన్నారు. చిన్న హేటలో గురువారం మంచినీటి ట్యాంకును సిబ్బంది ద్వారా పరిశుభ్రం చేశారు. సర్పంచ్ హేసానల్ల మాట్లాడుతూ గ్రామంలో అన్ని విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేశామని పారిశుద్ధం లోపించకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాక వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సీజనల్ వ్యాధులు రాకుండా అందరూ అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని అందరి సహకారంతో గ్రామాభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రజలకు క్లోరినేషన్ మంచినీటిని సరఫరా చేసి ఆరోగ్యం కాపాడుతామని అన్నారు ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - నందవరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైయ్యారు. ఇటీవల కర్నూలులోని అవుట్ డోర్ స్టేడియం జరిగిన అథ్లెటిక్స్ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బిఎస్ రామకృష్ణంరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్ తెలిపారు. అండర్ 17లో 800మీటర్ల పరుగు పందెంలో కె. కవిత మొదటి స్థానం, అండర్ 17హై జంప్‌లో యం. ఓంకార్ మొదటి స్థానం, అండర్ 17 లాంగ్ జంప్‌లో బి.చందు రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బసవరాజు, శేఖరప్ప, ఎల్లప్ప, నరసన్న, ఉమాదేవి, ప్రమీల, రాజశేఖర్, రాఘవేంద్ర, రాజేష్, సుందర సీ. సాగర్, హనుమంతరావు, విజయలక్ష్మి, వాసవాణి పరిమళ, కోటేశ్వరాచారి, ధర్మన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ మరమతు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద: హెరున్నూరు కొట్టాలలో మూడు గ్రామాలకు మంచినీటి సరఫరా చేసి బోరు వద్ద మంచినీటి పైప్లైన్ లీకేజీ కావడంతో గ్రామానికి నీరు సక్రమంగా రావడం లేదు అని ప్రజలు గురువారం తెలిపారు. సంవత్సరం నుండి పైప్ లైన్ లీకేజ్ అయిన అధికారులు పట్టించుకోకపోవడం విచారకరంగా ఉన్నదని ప్రజలు అన్నారు. మంచినీటి బోరు వద్ద నీరు లీకేజ్ కావడం వల్ల పొలాలలో నీళ్లు దూరి పంట నష్టం కలిగిస్తున్నాయని రైతులు వాపోయారు. గ్రామంలో దీపాలు పట్టపగలేవెలుగుతున్నాయి విద్యుత్ దీపాలను ఆర్పే వారు లేకపోయారని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని పారిశుద్ధ్యం సిబ్బందిల్లో వీధుల్లో తిరగక ఇంటి వద్దే చెత్తను ఉంచుకున్నామని ప్రజలు స్పష్టం చేశారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ముళ్ళకంపులు చుట్టూ పెరిగాయని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన మూలకం తొలగించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 14, నవంబరు 2025

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు: విప్లవోద్యమ రథసారథి నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హైదరాబాదు, బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవంబర్ 19వ తారీకు జరుగు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తన ఎమ్మెల్యే పదవికి 195 న రాజీనామా చేసి సాయుధ పోరాటం ద్వారానే ఈ దేశంలోని పేద ప్రజలకు ముక్తి లభిస్తుందని చెప్పి, తన రచనలు వ్యాసాలు ఉపన్యాసాలతో కార్యకర్తలను ఉత్సాహ పరచడం జరిగిందన్నారు. విప్లవ బాటలో సాగడానికి ప్రజలకు అవగాహన పెంచుతూ భారత విప్లవోద్యమ అభివృద్ధికి అనేక దేశాల పోరాటాల చరిత్రను అధ్యయనం చేశా రన్నారు. ముఖ్యంగా రష్యా చైనా దేశాల పోరాట చరిత్రను శనిసితంగా పరిశీలించాడన్నారు. ప్రధానంగా భారతదేశ పోరాటాల చరిత్ర భిన్నంగా అధ్యయనం చేశాడన్నారు. భారత కమ్యూనిస్టుద్యమంలోని ప్రత్యేకించి నక్సల్బరీ తరంలోని మొదటి తరం చరిత్రను మళ్లీ మననం చేసుకో వలసిన అవసరం నేడు మరింత పెరిగిందని విప్లవోద్యమ పట్ల కత్తి గట్టి విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలిస్తామని, భారత పాలకులు అంతిమ యుద్ధాన్ని ప్రకటిస్తున్న ఈ సందర్భంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రచనలను విప్లవ శ్రేణులు అధ్యయనం చేయ వలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు మజ్జిద్ మియా, అరుణ్ కుమార్, మదన గోపాల్, రమణయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని గడువు లోపు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలతో, మున్సిపల్ కమిషనర్ లతో, తహసీల్దార్లు, సర్వేయర్ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌ల పరిష్కారంపై సీఎం కార్యాలయం నుండి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అధికారులందరూ పిజిఆర్ఎస్‌లో ప్రతి రోజు లాగిన్ అయి ఎట్ టూ వ్యూ అర్జీలు లేకుండా చూడాలన్నారు. వచ్చిన అర్జీలను వచ్చినట్లుగా ఓపెన్ చేసి, వాటిని పరిష్కరించినట్లయితే ప్రాపర్‌గా రెడ్రెస్సల్ చేస్తారన్నారు. హడావిడిగా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళే సమయంలో పరిష్కరించాలని చూసినట్లయితే ఖచ్చితంగా ఇంప్రాపర్‌గా రెడ్రెస్సల్ చేస్తారని, తద్వారా మరల రీ ఓపెన్ అవుతాయన్నారు.. రీ ఓపెన్ శాతం అనేది 0 ఉండాలని, అదే విధంగా ఇంప్రాపర్ రెడ్రెస్సల్ అసలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా అర్జీదారులతో హెచ్ఓడిలు మాట్లాడాలని, స్వయంగా ఎండార్స్మెంట్ మీరే పంపాలని చెప్పినప్పటికీ కూడా మార్పు రాలేదని, ఇప్పటినుండి ఇలా చేయకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎట్ టూ వ్యూ అర్జీలు కూడా రెవెన్యూ, సర్వే లోనే ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. తుగ్గలి తహసిల్దార్ వద్ద 2, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే, కర్నూలు వద్ద 1, మండల సర్వేయర్, కల్లూరు, కర్నూలు, వెల్దుర్తి వద్ద 1, కోడుమూరు తహశీల్దార్ వద్ద 1 ఉన్నాయన్నారు. ఎట్ టూ వ్యూ అర్జీలు ఉండ కూడదన్నారు. పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌లను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ మండల తహశీల్దార్ లను, సర్వేయర్‌లను ఆదేశించారు. రీ ఓపెన్ అయి పెండింగ్‌లో ఉన్న వాటిని సక్రమంగా పరిష్కరించి రీఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆర్డీఓలను ఆదేశించారు. పత్తికొండ, పాణ్యం, ఆలూరు మంత్రాలయం, ఆదోని, కోడుమూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో పురోగతి ఉందని, కర్నూలు నియోజకవర్గం మాత్రం చాలా పెండింగ్ ఉందన్నారు. అన్ని నియోజక వర్గాల్లో త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఈ ఆర్వోలు, ఏ ఈ ఆర్వోలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీవో అజయ్ కుమార్ పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో పన్నుల చెల్లింపులు

విశాలాంధ్ర - చాగలమర్రి: ఇంటి పన్నులు, పన్నేతరముల వసూళ్ల చెల్లింపులు పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేసినట్లు నంద్యాల డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు తెలిపారు. గురువారం చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి, మండలంలోని గొడెగనూరు సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీల్లో భాగంగా ఇంటి పన్నులు, పన్నేతరములు చెల్లించేందుకు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని అమలు చేసినట్లు చెప్పారు. అందులో భాగంగా పన్నులు, పన్నేతర వివరాలను సిబ్బంది ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిజిటల్ పేమెంట్ ద్వారా గ్రామాల్లో ఉన్న ఇళ్లకు పన్ను విధించడం వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు డిజిటల్ పేమెంట్ ద్వారా గృహ పన్నులు చెల్లించవచ్చన్నారు. డిజిటల్ పేమెంట్ ద్వారా పన్ను చెల్లించిన వెంటనే లబ్ధిదారులకు, అధికారులకు, ప్రభుత్వానికి మెసేజ్ వస్తుందన్నారు. ఇంటి పన్నులు, పన్నేతరములు పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రతి రోజు చెత్త సేకరణ చేపట్టాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గొడెగనూరు సర్పంచ్ సంజీవరాయుడు, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్, చాగలమర్రి ఈఓ తారకేశ్వరి, దస్తగిరి బాష, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, పంచాయతి సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ నియామకంపై లోకాయుక్తకు ఫిర్యాదు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీ జిస్ట్రార్‌గా పనిచేస్తున్న విజయ కుమార్ నాయుడు నియామకం లేదా డిప్యుటేషన్ ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. యూనివర్సిటీ నిబంధనలు మరియు పాలక మండలి అనుమతులకు విరుద్ధంగా ఆయన పదవిలో కొనసాగుతున్నారంటూ ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రార్ విజయ కుమార్ నాయుడు నియామకం డిప్యుటేషన్ పాలక మండలి ఆమోదం లేకుండా జరిగిందా, డిప్యుటేషన్ నిబంధనలు లేదా యూనివర్సిటీ నిబంధనలు ఉల్లంఘించబడ్డాయా, నియామకానికి అవసరమైన అనుమతులు లేదా పత్రాలు సరిగా ఉన్నాయా లేవా అని గురువారం లోకాయుక్తకు అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవేంద్ర లోకాయుక్త కోర్టులో యోగి వేమన యూని వర్సిటీ, కడప, రాయలసీమ యూనివర్సిటీపై పిర్యాదు చేశారు.

కుష్టి వ్యాధిపై గోనెగండ్లలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - గోనెగండ్ల: మండల కేంద్రంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ రాధా ఆధ్వర్యంలో కుష్టి వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని రాగి రంగం గల మచ్చలు, చర్మం పొడిగా వుండటం, కనుబొమ్మలు, కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం జరుగుతుంది. ఇంకా రకాలుగా వ్యాధి లక్షణాలు కనబడుతాయని తెలిపారు. ఎఎన్ఎం, అశా, వైద్య సిబ్బందికి ఈ వ్యాధి గురించి ప్రజలకు అల్పించేందుకు శిక్షణ ఇచ్చారు. మండలంలో కుష్టి వ్యాధి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మేరి గోల్డ్, సుధాకర్, హనుమంతు, భారతి, విజయలక్ష్మి, పరమేష్, శాంతమ్మ, లక్ష్మి కాంతమ్మ, నరసమ్మ, రాజమ్మ,ప్రమీల్లా, స్రవంతి, అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : గ్రంథాలయ సంస్థ కర్నూలు శాఖ పిలుపు మేరకు ఈ నెల 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను. మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వారోత్సవాల వివరాలను వెల్లడించారు నవంబర్ 14వ తేదీ శుక్రవారం నుండి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభంతో పాటు బాలల దినోత్సవం నిర్వహిస్తామ న్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు మాదక ద్రవ్యాలపై అవగాహన పుస్తకపఠన ప్రాముఖ్యత కార్యక్రమం ఉంటుందన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్సార్ రంగనాథన్,కీర్తిశేషులు పాత్రి నాగ భూషణం, అయ్యంకి వెంకట రమణయ్య తదితరులను స్మరించుకోవడంతోపాటు పాటు స్వాతంత్ర సమర యోధులపై వక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర పోరాటంపై ప్రముఖుల స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు ఉంటాయన్నారు. 18న స్వాతంత్ర ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు ఉంటాయన్నారు. ఈనెల 19న మహిళా దినోత్సవం, మహిళా సాధికారత పై చర్చ కార్యక్ర మాలు ఉంటాయన్నారు. 20న అక్షరాస్యత దినోత్సవం, డిజిటల్ లైబ్రరీల వినియోగంపై ధోరణి స్వీయ పఠనం, అనే గౌరవప్రదమై న కార్యక్రమం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. అన్ని వర్గాల వారు గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో స్వచ్ఛం దంగా పాల్గొని విజయవంతం చేయాలని సుజాత పిలుపు నిచ్చారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని వర్కురు గ్రామ పరిధి లోని హంద్రీ నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు కోడుమూరు పోలీసులు తెలిపారు.ఇసుక ట్రాక్టర్ల పట్టుకున్న వివరాలను ట్రైనింగ్ ఎస్సై వి.మణికంఠ గురువారం సాయంత్రం విలేకరులకు వెల్లడించారు. వర్కూరు హంద్రీ నది నుంచి క్రిష్ణగిరి మండలానికి ఆరు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా వీఆర్వో సూరిబాబు దాడులు చేసి నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. మరో రెండు ట్రాక్టర్లు పరారైనట్లు చెప్పారు. వీఆర్వో సూరిబాబు ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌కు తరలించిన నాలుగు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మణికంఠ తెలిపారు. ఎస్సై మణికంఠ మాట్లాడుతూ అనుమతులు లేకుండా హంద్రీ నది నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నేడు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటలకు వరకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలు, నిర్మాణ అనుమతుల సేవల్లో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చన్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - గడివేముల: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాలు మండల కేంద్రమైన గడివేముల లోని ప్రభుత్వ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం తో పాటు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు మాదక ద్రవ్యాల పై అవగాహన పుస్తక పఠన ప్రాముఖ్యత కార్యక్రమం, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడంతో పాటు, స్వాతంత్ర సమరయోధుల పై వక్తుల ప్రసంగాలు, 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర పోరాటం పై ప్రముఖ స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు,18న స్వాతంత్ర ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన క్విజ్ పోటీలు, 19న స్వర్గీయ భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు, 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలతో పాటు,వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం, కావున పాఠకులు గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ వొకేషనల్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం నాడు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగ స్వామి నాయక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ నేటి యువతలో చాలా మంది డ్రగ్స్‌కి బానిసై తమ జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్ వాడకం నుండి దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు మల్లికార్జున, ఉల్గోజీ రావు, చిన్నమల్లేశ్వరుడు, శ్రీధర్ మూర్తి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పొలం బడి ద్వారా రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కౌతాళం: మండలంలోని నదిచాగి గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమాన్ని జిల్లా నుండి విచ్చేసిన అధికారి రాధా, మనోజ్ ఆధ్వర్యంలో రైతులకు ఇండి గ్యాస్ గురించి వివరిస్తూ అందులో భాగంగా పురుగుమందుల తక్కువ వాడకాన్ని వాటి వల్ల వచ్చే దిగుబడులకున్న విలువలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుల పంట పొలాల్లో ప్రయోగాలను చేయడం జరిగింది అందులోని దిగుబడి కూడా దాదాపుగా 30 నుండి 35 క్వింటాళ్ల వరకు రావడం జరిగింది. రైతులు పొలంబడి కార్యక్రమాల ద్వారా అధికారులు సూచించే అంశాలను పాటిస్తూ తక్కువ పురుగుమందుల వాడకాన్ని ప్రోత్సహిస్తూ మంచి దిగుబడి సాధించగలరని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లె: నియోజక వర్గంలో అనారోగ్యంతో బాధపడు తోన్న ఆరుగురికి బిసి ఇందిరారెడ్డి ప్రతినెల సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ.3 వేల పింఛన్ పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి కైపా గ్రామానికి చెందిన నలుగురు, సంకలాపురం చెరువుపల్లి గ్రామానికి చెందిన ఒక్కొక్కరికి పింఛన్ పంపిణీ చేశారు.

చేతివృత్తిదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అర్హులైన చేతి వృత్తిదారులకు ఆదరణ పథకం కింద సబ్సిడీ రుణాలివ్వాలని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.రామ్మోహన్ బీసీ సంక్షేమశాఖ అధికారి యూసుఫ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం క్రింద చేతి వృత్తిదారులకు, పేదలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తామని చంద్రబాబు ప్రభుత్వం హామీ ఇచ్చి 18 నెలలు గడిచిందని, గత ప్రభుత్వం 56 కుల వృత్తుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండానే చేతి వృత్తి దారులను దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం కూడా ఇటీవల దాదాపు 60 కుల వృత్తుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇస్తామని అప్లికేషన్లు స్వీకరించి లబ్ధిదారులను ఎంపిక చేసి నేటికీ రుణాలు మంజూరు చేయలేదని ఆరోపించారు. పనిముట్లను కొనుగోలు చేసేందుకు కనీసం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేసి, స్వయం ఉపాధితో చేతివృత్తిదారు లందరూ తమ కాళ్లపై నిలదొక్కుకొని జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- కొత్తపల్లి: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రైతులతో కలసి ఉద్యమ బాటపడతామని రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గౌరు జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం సమీపంలోని రైతులు ఆరబోసిన మొక్కజొన్న దాన్యాన్ని వైసీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పూర్తి అయి మొక్కజొన్న దాన్యాన్ని రైతులు కోసుకొని సరైన ధరలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మొంథా తుఫాన్ దాటికి కొంత దెబ్బతినడంతో నిల్వ చేసుకున్నారన్నారు. దళారులు రైతులు పండించిన దాన్యాన్ని రూ.1400 తక్కువ ధరకు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇప్పటివరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల మొక్కజొన్న రైతులకు కష్టాలు తప్పడం లేదన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలి అన్నారు. దెబ్బతిన్న ధాన్యానిన మద్దతుధర రూ.2400 కొనుగోలు చేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం దేశానికి వెన్నెముకైన రైతులను విస్మరించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో వైసీపీ నంద్యాల జిల్లా కార్యదర్శి మహమ్మద్ గౌస్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు రహంతుల్లా, నియోజకవర్గ బూత్ కర్వీసర్ సి.నాగలక్ష్మి రెడ్డి, మండల యూత్ విభాగం అధ్యక్షులు లింగారెడ్డి, క్రిస్టియన్, మైనార్టీ అధ్యక్షులు పరశురాముడు, మాజీ వైస్ఎంపీపీ మహబూబ్ బాష, మాజీ ఎంపిటిసి చింతమాను శ్రీనివాస్ యాదవ్ నాయకులు రమేష్ బాబు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తిరుణాల మహోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బంధార్లపల్లి గ్రామ సమీపంలో శ్రీ నేలబిలం మల్లేశ్వర స్వామి తిరుణాల మహోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సిఐ రమేష్ బాబు తెలిపారు. గురువారం మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 17వ తేదీ కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా నిర్వహించే శ్రీ నేలబిలం మల్లేశ్వర స్వామి తీరుణాల ప్రశాంతంగా నిర్వహించుకో వాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన అక్కడే విధుల్లో ఉండే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. స్వామి దర్శనానికి క్యూ లైన్‌ల ఏర్పాట్లు, బిళంలో పుణ్య స్నానాల కు క్యూలైన్లు, అన్నదాన కేంద్రాల వద్ద చర్యలు, వాహనాల పార్కింగ్ స్థలంలలో సమస్యల తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. స్వామి వారి దర్శనం తో పాటు తిరుణాల మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాదిమందికి వస్తారని ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ గౌరవ చైర్మన్ బాల వెంకట్ రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, డాక్టర్ రఘు రామ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అంటేనే విలువలు, విశ్వసనీయత, క్రమశిక్షణ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: టీడీపీ అంటేనే విలువలు, విశ్వసనీయత, క్రమశిక్షణకు మారుపేరని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ స్థాయి కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందు టీడీపీ జెండాను ఎగురవేసి, దివంగత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు, దివంగత మాజీ మంత్రి బుడ్డా వెంగళ రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా నివాళి అర్పించారు. అనంతరం నూతనంగా ఎంపికైన ఆయా కమిటీ సభ్యులచే ఎమ్మెల్యే బుడ్డా స్వయంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు కేక్ కట్ చేసి వారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తల త్యాగాల వల్లే నాలుగున్నర దశాబ్దాలుగా తెలుగు ప్రజలకు సేవ చేసుకునే అదృష్టం కలుగుతుందన్నారు. నూతనంగా మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల సభ్యులు క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తూ పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేసి కేనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ నాయకుడు కంచర్ల సురేష్ రెడ్డి, మహానంది ఎంపిపి బుడ్డా రెడ్డి యశస్విని, మార్కెట్ యార్డు చైర్మన్ కృష్ణా రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, రవీంద్రబాబు, వేణు గోపాల్, ఎంఏ కలాం, నాగ కృష్ణా రెడ్డి, శివ శంకర్, క్లస్టర్ ఇంచార్జిలు రమణ, ఉమా, రాజారెడ్డి, దినకర్, షాబుద్దీన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారంలో గుడిసి ఆదికృష్ణమ్మ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: హిందూపురం పార్లమెంటు పరిధిలోని రాప్తాడు నియోజకవర్గంలో బూత్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జి, క్లస్టర్, మండల కమిటీ, గ్రామ కమిటీల అధ్యక్షులు, మండల కన్వీనర్ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, రాప్తాడు అబ్జర్వర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మల సమక్షంలో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి ప్రతి నాయకుడు కార్యకర్త కట్టుబడి పని చేయాలని సూచించారు. దేశంలోనే టీడీపీ విస్తరణలో అగ్రగామిగా నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాలు మొదలుకొని పట్టణంలోని వార్డులలో ఏ ఒక్క కార్యకర్తకు అవసరం వచ్చినా, కష్టం వచ్చినా తెలుగు దేశం పార్టీ సైనికులుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు అంజనప్ప, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్ నాయుడు, డిసిఎంఎస్ చైర్మన్, వివిధ మండలాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - రుద్రవరం: ఈనెల 14 నుండి గ్రంథాలయ సంస్థ కర్నూలు వారి ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాణాధికారి శౌరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంతో పాటు బాలల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు మాదక ద్రవ్యాలపై అవగాహన పుస్తకపఠన ప్రాముఖ్యత ఉంటుందన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులపై వక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర పోరాటంపై ప్రముఖుల స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు ఉంటాయన్నారు. 18న స్వాతంత్ర ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలుఉంటాయన్నారు. ఈనెల 19న మహిళా దినోత్సవం, మహిళా సాధికారతపై చర్చ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20న అక్షరాస్యత దినోత్సవం, డిజిటల్ లైబ్రరీల వినియోగంపై ధోరణి స్వీయ పఠనం, ఐ లవ్ రీడింగ్ అనే గౌరవప్రదమైన కార్యక్రమం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. అన్ని వర్గాల వారు ఈ వేడుకల్లో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని, కష్టపడిన వారికి టీడీపీలో సముచిత స్థానం ఉంటుం దని మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల నియో జక వర్గంలో నూతనంగా ఏర్పడిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం టీడీపీ కార్యాలయం నందు ఘనంగా జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇటీవల టీడీపీ అధికారంలోకి రావడానికి పార్టీ అమలు చేసిన క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు ఎవరికి పదవులు వచ్చినా, రాకపోయినా ఎవరూ నిరాశ పడకూడదని, పార్టీలో అందరూ సమానమేనని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. మంత్రి నూతనంగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల చేత పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామని ప్రమాణస్వీకారం చేయించారు. టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొట్టాల శివ నాగి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఏవిఆర్ ప్రసాద్, రామచంద్రరావు, పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం

విశాలాంధ్ర -ఆలూరు: ఆలూరు, మొలగవల్లి గ్రంథాలయాల శాఖ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వారం రోజులపాటు వైభవంగా నిర్వహించబడతాయని. గురువారం గ్రంథాలయాల అధికారులు తెలిపారు. గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు. ప్రతి విద్యార్థి, పాఠకుడు వీటిని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వారోత్సవాల గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో మద్దిలేటి స్వామి మాట్లాడుతూ, గ్రంథాలయాల పట్ల ప్రజల్లో ఆసక్తి పెంచేందుకు ఈ వారోత్సవాల్లో వివిధ సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయాలు సమాజానికి అద్దం లాంటివి. చదువును అలవర్చుకోవడం ద్వారా మనం జ్ఞానపరంగా ఎదగగలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. వారోత్సవాల విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, వీరేష్ పాల్గొన్నారు.